నేటి నుంచి మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, జనవరి 17 : మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలకు గురువారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు భూపాలపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి టీ శైలజ, ములుగు మండలం దేవగిరిపట్నం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. పాఠశాలల్లో 5వ తరగతిలో నూతన అడ్మిషన్లు, 6, 7, 8వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి, అలాగే ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి ఫిబ్రవరి 6లోగా http://tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలకు మించరాదని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని వారు కోరారు.

గురుకుల ప్రవేశాల గడువు పొడిగింపు

చిట్యాల, జనవరి 17 : వచ్చే విద్యా సంవత్సరంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పొడిగించినట్లు గురుకులాల జిల్లా సమన్వయాధికారి గోల్కొండ భిక్షపతి బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు రూ. 100, ఇంటర్మీడియట్ కోసం రూ. 200 ఫీజు చెల్లించి ఈనెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతి కోసం ఫిబ్రవరి 11న, ఇంటర్మీడియట్‌కు ఫిబ్రవరి 4న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు https://tgcet.cgg.gov.in, https://tsswreisjc.cgg.gov.in ను సంప్రదించాలని భిక్షపతి కోరారు.

సింగరేణిలో 'కారుణ్య' కష్టాలు

- కోడ్ ముగిసినా మొదలుకాని మెడికల్ బోర్డు
- విధుల్లో చేరని ఇన్వాలిడేషన్ కార్మికుల పిల్లలు
- నాలుగు నెలలుగా ఎదురుచూపులు
- ఎక్స్‌టర్నల్ క్లరికల్ ఉద్యోగులదీ ఇదే పరిస్థితి
- కేసీఆర్ ప్రభుత్వం మారగానే కార్మికులకు తిప్పలు షురూ

జయశంకర్ భూపాలపల్లి. జనవరి 17 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ ప్రభుత్వం మారడంతో సింగరేణి కాలరీస్ కంపెనీలో మళ్లీ కారుణ్య కష్టాలు మొదలయ్యాయి. ఎన్నికల కోడ్ పేరుతో ఆగిన మెడికల్ బోర్డులు ఇంత వరకూ ప్రారంభం కాలేదు. ఇప్పటికే మెడికల్ బోర్డులో ఇన్వాలిడేషన్ పొందిన కార్మికుల పిల్లలకు విధుల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం కావాలనే కాలయాపన చేస్తుందా.. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయా తెలియక కార్మికులు అయోమయానికి గురవుతున్నారు. అసలు కారుణ్య నియామకాలు ఉంటాయా లేదా అని ఆందోళన చెందుతున్నారు. సింగరేణి సంస్థలో అనాదిగా వస్తున్న వారసత్వపు ఉద్యోగాల హక్కును 2008వ సంవత్సరంలో ఒక జాతీయ సంఘం కాలరాసింది. అప్పటి నుండి సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు లేకుండా పోయాయి. ఈక్రమంలో కేసీఆర్ వారసత్వపు ఉద్యోగాల హక్కును అన్ని అవరోధాలను తట్టుకుని 2023 మార్చి 9 నుంచి కారుణ్య నియామకాల పేరుతో తిరిగి పునరుద్ధరించారు.

అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 110 మెడికల్ బోర్డులను సింగరేణి యాజమాన్యం విజయవంతంగా నిర్వహించి సుమారు 12 వేల పైగా కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి చూపింది. కాగా అసెంబ్లీ ఎన్నికలు సమీపించగానే ఎన్నికల కోడ్ పేరుతో యాజమాన్యం మెడికల్ బోర్డులు ఏర్పాటు చేయడం నిలిపివేసింది. 2023 సెప్టెంబర్ 27న చివరిసారిగా మెడికల్ బోర్డు జరుగగా సుమారు 450 మంది కార్మికులు ఇన్వాలిడేషన్ పొందారు. దీంతో సదరు కార్మికులు వారి కుమారులకు కారుణ్య నియామకాలు ఇప్పించారు. అయితే అప్పటి నుంచి ఎన్నికల కోడ్ పేరుతో వారిని విధుల్లోకి తీసుకోలేదు. అసెంబ్లీ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ అటు సింగరేణి యాజమాన్యం, ఇటు ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేదు. నాలుగు నెలలుగా కార్మికుల పిల్లలు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం మార్పుతో కారుణ్య కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్లరికల్ ఉద్యోగుల ఎదురుచూపులు.

సింగరేణి సంస్థలో177 క్లరికల్ ఉద్యోగాల భర్తీకి ఎక్స్‌టర్నల్ నియామకాలు జరిపిన యాజమాన్యం ఉద్యోగాల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియామకాల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మెడికల్ టెస్టులు, ఇంటర్వ్యూలు, కౌన్సెలింగ్ పూర్తి చేసుకోగా వారికి ఆఫీస్ ఆర్డర్స్ కూడా ఇచ్చారు. వారు జీఎం కార్యాలయాల్లో రిపోర్టు కూడా చేశారు. దీంతో అధికారులు వారిని మైన్‌లకు కూడా కేటాయించగా వారు 'బీ' రిజిస్టర్‌లో నమోదయ్యారు. ఎంప్లాయిమెంట్ కోడ్ జనరేట్ చేసుకుని విధుల్లో చేరడమే తరువాయి. ఎన్నికల కోడ్ పేరుతో ఆపిన వారిని ఇంతవరకు ఉద్యోగాల్లోకి తీసుకోవడంలేదు. కాగా సింగరేణిలో క్లరికల్ ఉద్యోగాలకు ఎంపికైన కొందరు వారు చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామా చేసి వచ్చారు. ఇప్పుడు వారి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది.

మెడికల్ బోర్డు ఎందుకు ఆపారు

సింగరేణిలో మెడికల్ బోర్డులు ఎందుకు ఆపారో యాజమాన్యం, ప్రభుత్వం కార్మికులకు సమాధానం చెప్పాలి. ఎన్నికల కోడ్ పేరుతో గత నాలుగు నెలల నుంచి కాలయాపన చేస్తున్నారు. కోడ్ ముగిసినా బోర్డు లేదు. ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల పిల్లలను ఉద్యోగాల్లోకి తీసుకోవడం లేదు. మరోవైపు క్లరికల్ పోస్టుల భర్తీకి 177 మందిని ఎక్స్‌టర్నల్ నియామకాల ద్వారా తీసుకున్నారు. వారికి ప్రొవిజనల్ ఆర్డర్ అనంతరం పర్మినెంట్ ఆర్డర్ ఇచ్చారు. వారు జీఎం ఆఫీసులో, గనులపై రిపోర్టు చేశారు. అంటే వారు మూడు రోజులు డ్యూటీ చేసినట్లే. వారిని ఎందుకు ఆపారు. అసలు సింగరేణిలో కారుణ్య నియామకాలు ఉంటాయా కార్మికులకు సమాధానం చెప్పాలి. కేసీఆర్ ప్రభుత్వం మారగానే ఇంత మార్పులా.

– మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి

కాలయాపన ఇంకెంతకాలం

మా నాన్న రాజయ్య మెడికల్ బోర్డులో ఇన్వాలిడేషన్ పొందగా నేను ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న. అధికారులు విచారణ, కౌన్సెలింగ్ అన్ని పూర్తి చేశారు. మెడికల్ కూడా పూర్తయింది. ఎంవీటీసీకి పంపడమే మిగిలి ఉంది. ఎంవీటీసీకి పంపడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఇలా భూపాలపల్లి ఏరియాలో మొత్తం 44 మందిమి ఉన్నాం. ఎంవీటీసీకి పంపితే ఉద్యోగంలో చేరినట్లే. అందుకే అధికారులు మమ్మల్ని ఎన్నికల కోడ్ పేరుతో ఇప్పటి వరకు ఆపి కోడ్ పూర్తయినా ఉద్యోగాలు ఇవ్వడం లేదు. మమ్మల్ని ఇంత ఇబ్బంది పెడుతున్నారు. ఇకపై కారుణ్య నియామకాలు ఉంటాయా అనే అనుమానం కలుగుతోంది.

– సుంకరి గోవర్ధన్, భూపాలపల్లి

గట్టమ్మ వద్ద మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

గట్టమ్మను దర్శించుకున్న మంత్రులు

ములుగురూరల్, జనవరి 17 : ఆది దేవత గట్టమ్మను బుధవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క దర్శించుకున్నారు. మేడారం జాతర పనులను సందర్శించేందుకు వచ్చిన సురేఖకు సీతక్క పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. గట్టమ్మకు మొక్కులు చెల్లించుకున్న అనంతరం వారు మేడారానికి తరలివెళ్లారు. వారి వెంట కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ డాక్టర్ శబరీశ్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి ఉన్నారు. అలాగే మేడారం తల్లుల దర్శనానికి వెళ్తున్న భక్తులు గట్టమ్మ వద్ద ఆగి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం ఉదయం ఐదు నుంచి కిటకిటలాడింది.

బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ప్రారంభం

తాడ్వాయి, జనవరి 17 : భక్తులు స్నానాలు చేసేందుకు జంపన్నవాగు స్నానఘట్టాలపై ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్‌ను బుధవారం రాత్రి మంత్రి సీతక్క కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రారంభించారు. జాతర ముగిసే వరకు నీటి సరఫరా చేయాలని, మోటర్లను అందుబాటులో ఉంచి నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ఐబీ అధికారులను ఆదేశించారు. కొంగళమడగు లోలెవల్ కాజ్‌వే నుంచి చిలకలగుట్ట వరకు స్నానఘట్టాలపై బీపోటీలను భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాటు చేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాటు చేసిన గదులను పరిశీలించారు.

శాంతినగర్‌కాలనీ సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 17: భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓపెన్ కాస్ట్-2 ప్రభావిత శాంతినగర్‌కాలనీ సమస్యలను సింగరేణి అధికారులు వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్లాస్టింగ్‌లతో నివాస గృహాలకు పగుళ్లు ఏర్పడుతున్నాయని, గోడలు కూలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓపెన్‌కాస్ట్ నుంచి వచ్చే దుమ్ము, ధూళితో శ్వాస కోశ వ్యాధులు వస్తున్నాయన్నారు. కాలనీ వాసులకు ఇబ్బందులు రాకుండా చూస్తామని ఏడాది క్రితం సింగరేణి అధికారులు చెప్పినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. తిక్క ప్రవీణ్, సాంబయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, నారాయణ, సమ్మయ్య పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తుల అరెస్ట్

మహాముత్తారం, జనవరి 17 : గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని పెంటిపాకకు చెందిన దుర్గం మిలింద్ అంకులు, దుర్గం సతీశ్ నగేశ్ గంజాయి తరలిస్తుండగా యామన్‌పల్లి గ్రామంలో అరెస్ట్ చేసి వారి నుంచి 980 గ్రాముల గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్స్ రాజేందర్, మాశుక్ తదితరులున్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశానికి 31 వరకు గడువు

ఏటూరునాగారం, జనవరి 17 : బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఓపెన్ డిగ్రీ కోర్సులో చేరేందుకు ఈనెల 31 వరకు గడువు పొడిగించినట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే చిన్న, స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎం రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 98665 60840, 94419 70957 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

కృష్ణకాలనీ, జనవరి 17 : హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లిలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అక్కంపేట కొత్తపల్లి జయశంకర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు శనకరభక్తుల సత్యం బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాలు ధ్వంసం చేయడం నీచమైన చర్య అని, దోషులెంతటి వారైనా వదిలిపెట్టొద్దన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సత్యం డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

టేకుమట్ల, జనవరి 17 : మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సంగి ఆనందరావు ఇటీవల మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్ సభ్యులు బుధవారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు సంగి సదానందం, లెనిన్, రవివర్మ, రాజశేఖర్, మహేందర్, కల్యాణ్, రాజు, మధు, సాగర్, పాల్, విద్యాసాగర్, భిక్షపతి, అరుణ్, నగేశ్, మణిపాల్, చరణ్, నందు తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో పర్యాటకుల సందడి

పూజలు చేస్తున్న భక్తులు

వెంకటాపూర్, జనవరి 17 : రామప్ప దేవాలయం బుధవారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. సంక్రాంతి సెలవులతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి మేడారం వెళ్లే భక్తులు, పర్యాటకులు వేలాది మంది సందర్శించి రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు.

సదరం క్యాంపులను వినియోగించుకోవాలి

ములుగురూరల్, జనవరి17 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఈ నెల 23 నుంచి మార్చి 12 వరకు సదరం క్యాంపులను నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సదరం ధృవీకరణ పత్రం పొందాలనుకునే వారితో పాటు సర్టిఫికేట్ గడువు ముగిసిన వారు మీసేవ కేంద్రంలో రూ.35 చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. మెడికల్ బోర్డు ఇచ్చిన తేదీ ప్రకారం సంబంధిత రసీదు, వైద్య పరీక్షల రిపోర్టులతో క్యాంపునకు హాజరుకావాలన్నారు.

బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు

ఏటూరునాగారం, జనవరి 17 : సంక్రాంతి పండుగకు ఇండ్లకు వచ్చిన వారితో పాటు సెలవులు ముగిసిపోవడంతో పాఠశాలలు, కళాశాలలు, విధులకు వెళుతున్న వారితో బుధవారం ఏటూరునాగారం బస్టాండు కిక్కిరిసింది. మంగపేట, వాజేడు, వెంకటాపురం, ఛత్తీస్‌గఢ్, చర్ల, మణుగూరు ప్రాంతంతో పాటు మారుమూల గ్రామాలకు చెందిన వారందరికీ హైదరాబాద్, వరంగల్ వెళ్లేందుకు ఏటూరునాగారం కేంద్రంగా ఉంటుంది. అప్పుడప్పుడు వస్తున్న బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బస్సు బస్టాండుకు చేరుకుంటున్న సమయంలో కిటికీల నుంచి బ్యాగులు, టవల్స్ వేసి సీట్లు ఆపుకుంటున్నారు. గంటల తరబడి బస్సు కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బస్సు వద్ద భారీగా ప్రయాణికులు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

దరఖాస్తుల విచారణ పకడ్బందీగా చేపట్టాలి

- అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జనవరి 17 : డబుల్ బెడ్రూం ఇండ్ల దరఖాస్తుల విచారణను పకడ్బందీగా చేపట్టాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకతవకలు లేకుండా పక్కాగా విచారణ చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను అందజేయాలని అన్నారు. వేశాలపల్లిలో భూములు కోల్పోయిన వారిని గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ అనిల్, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య ఉండొద్దు

- అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

మిషన్ భగీరథ నీటి శుద్ధీకరణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం, జనవరి 17 : సమ్మక్క, సారలమ్మ జాతరతో పాటు వేసవి కాలం రానున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని గాంధీనగర్‌లో ఉన్న మిషన్ భగీరథ గ్రిడ్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. గణపసముద్రం నుంచి వస్తున్న నీటి శుద్ధీకరణ, పంపింగ్ తదితర వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మిషన్ భగీరథ, ఎండోమెంట్, డీఆర్‌డీవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ భగీరథలో తక్కువ మంది కార్మికులు పనిచేస్తున్నారని, అవసరమైన మేరకు నియామకాలు చేపట్టడంతో పాటు 8 గంటల పని విధానాన్ని వచ్చేనెల 1 నుంచి అమలు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. గ్రామాల్లో లీకేజీలు లేకుండా చూడాలని, బోర్లను మరమ్మతు చేయాలన్నారు. అలాగే నియోజకవర్గంలో పలుచోట్ల సమ్మక్క సారలమ్మ జాతరలు జరుగనున్నందున గద్దెల వద్ద తాగునీరు, విద్యుత్, రోడ్ల విస్తరణతో పాటు మౌలిక వసతులు కల్పించాలని మిషన్ భగీరథ, డీఆర్డీఓ అధికారులకు సూచించారు. కోటంచ, బుగులోని జాతరల వద్ద శాశ్వత అభివృద్ధి పనుల కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంట్రా, గ్రిడ్ ఈఈలు నిర్మల, మాణిక్యాల రావు, డీఆర్‌డీవో పురుషోత్తం, డీఈలు పరమేశ్వరి, మధుకుమార్, తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో అరుంధతి, నాయకులు వెంకన్న, మలహల్‌రావు, భాస్కర్‌రావు, రాజయ్య, రామ్‌రెడ్డి, స్వామి, రమేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మొగుళ్లపల్లి : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి, గణేశ్‌పల్లి గ్రామాల్లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు.

కార్యక్రమంలో డీపీవో ఆశాలత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కటంగూరి రాంనర్సింహారెడ్డి, ఎంపీపీ యార సుజాత, జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీడీవో కృష్ణవేణి, సర్పంచ్ తిప్పారపు యుగేంధర్, పోల్నేని లింగారావు, ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, రఫీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లకు పట్టాలివ్వాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- భూపాలపల్లిలో ర్యాలీ.. ధర్నా
- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కృష్ణకాలనీ, జనవరి 17 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డలో ఫేస్-2 కింద ఎంపిక చేసిన డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు బ్లాకులు కేటాయించి పట్టాలివ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటలే అమలు చేయాలని బుధవారం నాయకులు బందు సాయిలు, గుర్రం దేవేందర్, శ్రీకాంత్, రాజేందర్ ఆధ్వర్యంలో పాత ఎర్ర చెరువు నుంచి భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ అనిల్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత ఎర్ర చెరువులో పేదలు నిర్మించుకున్న ఇండ్లకు నంబర్లు కేటాయించాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, పోలం రాజేందర్, రజిని, రాజేందర్, లక్ష్మి, ప్రీతి, స్మరణ్, రమేశ్, శేఖర్, రవి కుమార్, మహేందర్, స్వర్ణలత, శ్రీధర్, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు బెల్లం తరలించాలి

ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

బుధవారం ఆమె గద్దెల వద్ద బెల్లం సేకరణను పరిశీలించారు. టెండరు పొందిన వారు గద్దెలపై నుంచి బెల్లం పోగు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. సమీపంలోనే ఉంచడం వల్ల ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, వేరే ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గద్దెల పరిసరాల్లో విచ్చలవిడిగా నిల్వ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందన్నారు. బెల్లం సేకరిస్తున్న వారి వివరాలు సేకరించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

తాడ్వాయి, జనవరి 17 : సమ్మక్క-సారలమ్మకు భక్తులు సమర్పించే బెల్లాన్ని ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు.

పురుగుల మందు తాగి ఒకరు మృతి

ములుగురూరల్, జనవరి17 : పురుగుల మందు తాగి ఒకరు మృతి చెందిన ఘటన ములుగు మండలం దేవగిరిపట్నంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బానోత్ ధన్‌సింగ్ (37) నెల రోజుల క్రితం ద్విచక్ర వాహనాన్ని విక్రయించి ఆ డబ్బులతో మద్యం సేవిస్తూ తిరుగుతున్నాడు. ఈ క్రమంలో భార్య మందలించడంతో మంగళవారం సాయంత్రం గ్రామంలోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్లాడు. రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగడంతో తల్లి చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లి కౌసల్య ఫిర్యాదు మేరకు బుధవారం కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అద్నాన్‌ను అభినందిస్తున్న కేంద్ర మంత్రి

పెన్సిల్ ఆర్ట్ ఫొటో అందించిన విద్యార్థి

అభినందించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

కాటారం, జనవరి 17 : హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్‌కు కాటారం ఆదర్శ హైస్కూల్ విద్యార్థి అద్నాన్ పెన్సిల్‌తో గీసిన ఆయన చిత్రాన్ని బుధవారం అందజేశారు. దానిని చూసిన మంత్రి ఆనందంతో అద్నాన్‌ను, గైడ్ టీచర్ మడక మధును అభినందించారు. సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు చిత్రలేఖనంలో రాణించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అద్నాన్‌ను డీఈవో రాంకుమార్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామి, ఎంఈవో దేవానాయక్, ఆదర్శ విద్యా సంస్థల వైర్మన్ జనగామ కరుణాకర్ రావు అభినందించారు. కాగా, బుధవారం నుంచి 21వరకు జరుగుతున్న ఫెస్టివల్ లో జిల్లా నుంచి ఐదుగురు విద్యార్థులు పాల్గొంటున్నారు.

ప్రభుత్వమే బాలికల దినోత్సవాన్ని నిర్వహించాలి

మల్హర్, జనవరి 17 : అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతియేటా జనవరి 24న జాతీయ, అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఇచ్చిన ప్రాధాన్యత బాలికల దినోత్సవానికి కూడా ఇవ్వాలని, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వాలు అన్ని వసతులు కల్పించాలని కోరారు. చొప్పరి రాజయ్య, శనిగల లక్ష్మణ్, బండి సుధాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107
TO-LET
★HNK బాలసముద్రం LIC డివిజన్ ఆఫీస్ ప్రక్కన 1st ఫ్లోర్ 2000 Sft. ఆఫీసెస్, కమర్షియల్, BIG Family కి కిరాయికి ఇవ్వబడును. సంప్ర: సెల్: 9908117447
NTW-323115
WANTED
jobs Apply Now!
డ్రైవర్ కావలెను
★ హన్మకొండ, బాలసముద్రంలో కారు నడుపుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. వెంటనే సంప్ర : సెల్: 9908117447
NTW-323114
WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్